విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 03, డిసెంబరు 2023 4 పేజీలు

దేదీప్యమానం కార్తీకమాస లక్షదీపోత్సవం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మిరుమిట్లు గొలిపే లైట్లు, రంగురంగుల విద్యుత్‌ద్దీపాల మధ్య వీఆర్‌సీ మైదానం వెలిగిపోయింది. వేలాదిమంది భక్తుల రాకతో మైదానం తరించిపోయింది. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీఆర్‌సీ మైదానంలో నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవం సందర్భంగా ఈ రోజు సాయంత్రం కార్తీక మాస లక్ష దీపోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. శ్రీ సౌభాగ్య భువ నేశ్వరీ పీఠం పరమహంస పరివ్రాజకాచార్య రామానంద భారతి స్వామి వారి చేతులమీదుగా రాజ్యసభ సభ్యులు, వైసీపీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిగారు, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కార్తీక మాస లక్ష దీపోత్సవం ఆరంభించారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తుల మధ్య దీపాలు వెలిగించారు. అనంతరం రామానంద స్వామి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డితో కలిసి శ్రీ వైద్య నాధ్ స్వామికి ,శ్రీ కృష్ణ భగవాన్ స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రామానంద భారతి స్వామి అనుగ్రహ భాషణం అందించారు. అనంతరం అశేష భక్త కోటి మధ్య మహా శివునికి వివిధ ద్రవ్యాలు, భస్మంతో భస్మాభిషేకం, ప్రత్యేక హారతులు నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి:ఆర్డీఓ కె మధులత

విశాలాంధ్ర-ఆత్మకూరు: బంగాళాఖాతంలో తుఫాన్ ప్రభావం అధికంగా ఉన్నట్లు నివేదికలు వస్తుండడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని నదీతీర ప్రాంతాల్లో, వరదకు గురయ్యే లోతట్టు ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆత్మకూరు ఆర్డీఓ కె మధులత అన్నారు. తుఫాన్ నేపథ్యంలో ఆర్డీఓ కార్యాలయంలో శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. పలువురు డిప్యూటీ తహశీల్దార్లను తుఫాన్ సహాయ కార్యక్రమాల విధులు అప్పగించినట్లు ఆమె తెలిపారు. ఆర్డీఓ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో తుఫాన్ కంట్రోల్ రూము ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదే క్రమంలో నదీ తీర ప్రాంతాల్లోని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ ఓలను పరిస్థితిని సమీక్షించి ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చేందుకు బాధ్యతలు అప్పగించినట్లు ఆర్డీఓ తెలిపారు. 24 గంటలు రెండు షిఫ్టుగా ఆర్డీఓ కార్యాలయంలో తుఫాన్ కంట్రోల్ రూములో అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఎలాంటి సమాచారం ఉన్నా సెల్ 94933 54407 నంబరుకు ఫోన్ చేసి సమాచారం తెలపాలని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బల్లి నాగేశ్వర రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శేషారత్నం, ఏఓ సుబద్ర, పలువురు తహశీల్దార్లు, డీటీలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో కరువు ప్రాంతాలు లేవు : మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు : జిల్లాలో వర్షాలు పుష్కలంగా పడుతున్నా యని అందువల్ల కరువు ప్రాంతాలు లేవని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని పంటపాలెం గ్రామపంచాయతీలో మూడు కోట్ల ఆరు లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. తులత కోడలిమెట్ట సంఘంలో నవరత్నాల్లో భాగంగా గిరిజనులకు నిర్మించిన శాశ్వత గృహలను ఆయన ప్రారంభించారు. అలాగే పంచాంగం వారి కండ్రిగ వద్ద నుండి కోళ్ల మిట్ట డ్రైన్ వరకు నిర్మించిన డ్రైనేజీ కాలువను ఆయన ప్రారంభించారు. అలాగే సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. పంటపాలెంలో ఎం పి యు పి స్కూల్లో నాడు నేడు కింద చేసిన అభివృద్ధి పనులను, ఎంపీపీ స్కూల్లో ప్రహరీ గోడను ప్రారంభించారు. కోళ్ల మెట్లు జల జీవన్ మిషన్ పనులను మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే పంచాయతీ పరిధిలో పలు డ్రైనేజీ కాలువలను కూడా ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా వర్షాలు పుష్కలంగా కొనడంతో కరువు మాట రాష్ట్రంలో లేకుండా పోయిందని, ఈ ఏడాది కూడా వరుణుడి దయతో వర్షాలు కురుస్తున్నాయన్నారు. రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించే బాధ్యత తమదని రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండకపోవచ్చని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నిలబెట్టుకుంటూ అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు. వంట పాలెం పంచాయితీకి సుమారు 6 కోట్ల 78 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, అందులో మూడు కోట్ల తో పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించామని మిగిలిన పనులు కూడా పురోగతిలో ఉన్నాయన్నారు. ఒకపక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధి చేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. రైతులు ఎవరు కార్యాలయం చుట్టూ తిరగకుండా సాగు చేసుకుంటున్న భూములకు సంపూర్ణ హక్కులు కల్పిస్తున్నామని అందులో భాగంగానే అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముత్తుకూరు మండలంలో 378 మంది రైతు లకు 290 ఎకరాలకు సంబంధించి పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా పట్టాలందని వారు మిగిలి ఉంటే వారికి కూడా పట్టాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు అలాగే వర్షాలు కురుస్తుంటే తెలుగుదేశం నాయకులకు గుబులు పుట్టుకుందని, రైతులు పంటలు బాగా పండితే తమను పట్టించుకోరు అన్న బాధ వారిలో ఉందని ఆయన తెలిపారు. సర్వేపల్లి లో సోమిరెడ్డి తన హయాంలో ఏనాడు తాను చేసినంత అభివృద్ధి చేయలేదని ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూస్తుంటే ఆయన కుమిలిపోతున్నారని తెలిపారు. ఇటీవల సోమిరెడ్డి తనకు 25 వేల మెజారిటీ వస్తుందని ఒకచోట చెప్పడం జరిగిందని అంటే నియోజకవర్గ మొత్తం మీద

2లో

తుఫాన్ హెచ్చరిక : విద్యుత్తుశాఖ ఏడు కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు : ఎస్ఈ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ విద్యుత్ భవన్‌లో మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష్ రావు ఆదేశానుసారం జిల్లాలోని 7 విద్యుత్ డివిజన్ లలో 7 కంట్రోల్ రూమ్స్ ఏడుగురు నోడల్ ఆఫీసర్స్ నియమించామని ఎస్.ఈ. వి.విజయన్ తెలిపారు. ఈ 7 కంట్రోల్ రూమ్స్ 24 గంటలు పనిచేస్తాయని ప్రతి కంట్రోల్ రూమ్ లో ఇద్దరు జూనియర్ ఇంజనీర్స్ ఉంటారని తెలిపారు.నోడల్ ఆఫీసర్స్ వారికి నిర్దేశించిన హెడ్ క్వార్టర్స్ లో ఉండి ఈ మిచాంగ్ తుఫాన్ హెచ్చరికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ విద్యుత్ సరఫరాను పర్యవేక్షిస్తూ ఉంటారని తెలిపారు.నాయుడుపేట డివిజన్ కంట్రోల్ రూమ్ నెంబర్ 7382623178, నోడల్ ఆఫీసర్ కె.రాఘవేంద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం,పి-1, గూడూరు డివిజన్ నెం. 7901036852, నోడల్ ఆఫీసర్ పి.సుధాకర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిపిఈ- 2 ,నెల్లూరు రూరల్ డివిజన్ నెం. 8919987020 నోడల్ ఆఫీసర్ గా బద్దెపూడి జగదీష్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిపిఈ-1, నెల్లూరు టౌన్ డివిజన్ నెం. 9440817470 , నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ కోవూరు డివిజన్ నెం. 9440817471, నోడల్ ఆఫీసర్ గా నెల్లూరు మధు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రాన్స్ఫార్మర్స్ కావలి డివిజన్ నెం. 7901056437 , నోడల్ ఆఫీసర్ కె. పరంధామయ్య ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం%డ%పి-1, ఆత్మకూరు డివిజన్ నెం. 7901056806 నోడల్ ఆఫీసర్ బి.జనార్ధన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆత్మకూరు వారిని నియమించడం జరిగింది.ఈ నోడల్ ఆఫీసర్స్ శనివారం నుండి వారికి కేటాయించిన డివిజన్స్ లో వారు ఉంటారని తెలిపారు. ఓవరాల్ గా విద్యుత్ భవన్ నుంచి సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ టి.శ్రీధర్ పర్యవేక్షిస్తూ ఉంటామని తెలిపారు. భారీ వర్షాల కారణంగా రైతులకు సంబంధించిన కరెంట్ మోటార్లు నీటిలో ఉండడం, స్టార్టర్స్, మోటర్స్ పై డబ్బాలుతడిసివుంటాయి కావున వాటిని ముట్టుకొనే ప్రయత్నం కచేయకండి. ఆక్వా రైతులు, ఏరియేటర్స్ ను ముట్టుకోనరాదు విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. అలాగే మీ ఇంటికి సంబందించిన సర్వీస్ వైర్లని కాని, ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగి ఉంటే వాటిని కాని,ఇనుప స్తంభాలను కానీ, లైన్స్ మీద చెట్టు కొమ్మలు పడిన కానీ, ముట్టుకొనే ప్రయత్నం చేయకండి. అలాగే తడిచేతులతో ఇంట్లోని స్విచ్ బోర్డులను ముట్టుకోకండి. విద్యుత్ షాక్‌తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దయచేసి విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడండి.

కావున ఈ తుఫాన్ వల్ల ఏదైనా విద్యుత్ సమస్య వస్తే వెంటనే మీలైన్ మెన్‌కు కానీ, ఏఈ. కికానీ, లేదా కంట్రోల్ రూమ్ కు కానీ ఫోన్ చేసి తెలుపగలరు.

తరుముకొస్తున్న తుఫాన్.. రైతుల గుండెల్లో గుబులు

అప్రమత్తమైన అధికారులు..స్పందన రద్దు, పాఠశాలలకు సెలవు

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : నెల్లూరు ను తుఫాన్ హెచ్చరికలు వణికిస్తున్నాయి. తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో శనివారం ఉదయం నుంచే ఆకాశం మేఘావృతం అయి ఉంది. మధ్యాహ్నం నుంచి భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. దీంతో నగర ప్రజలు వణికి పోతున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు భయపడిపోతున్నారు. గతంలో వరదలు సంభవించినప్పుడు నెల్లూరు నగర శివారు ప్రాంతాలు జలమయమయ్యాయి. ముఖ్యంగా నగరంలోని మన్సూర్ నగర్ , వనమసిద్ధి నగర్, జయలలిత నగర్, వెంకటేశ్వరపురం, భగత్ సింగ్ కాలనీ వంటి ప్రాంతాలతో పాటు పెన్నా ఆనకట్ట వెంబడి ఉన్న అనేక ప్రాంతాలు పూర్తిగా మునిగి పోయాయి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఈ నేపథ్యంలో తాజాగా తుఫాన్ తరుము కొస్తుండడంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. నెల్లూరు కార్పొరేషన్ మేయర్, నెల్లూరు జిల్లా కలెక్టర్ భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో సమీక్ష నిర్వహించి వరదలను ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సోమవారం నెల్లూరు నగరపాలక సంస్థ, కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించాల్సిన స్పందన వేదికలను రద్దు చేశారు. సోమవారం పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

రైతుల గుండెల్లో గుబులు :నెల్లూరు పరిసర ప్రాంతాల్లో ఇప్పుడే వరి నాట్లు మొదలయ్యాయి. ఈ ఏడాది వరి నాట్లు వేయడం ఆలస్యమైంది. ఇటీవల కురిసిన వర్షాలకు నగరం చుట్టుపక్కల కొన్ని ప్రాం తాల్లో వరి నాట్లు కొట్టుకుపోయాయి. రైతులు మళ్లీ నాట్లు వేస్తున్నారు. భారీ వర్షాలు ప్రారంభం కావ డంతో వారిలో ఆందోళన వ్యక్తం అవుతోంది.

వర్షం జోరు: తుఫాన్ నేపథ్యంలో శనివారం ఉదయం నుంచే నెల్లూరులో వర్షం ప్రారంభమైంది. భారీ వర్షం పడడంతో నగరంలోని ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి.డ్రైనేజీ నీరు రోడ్డు మీద ప్రవహించింది. కాలువల్లో పూడికలు తీయకపోవడంతో డ్రైనేజీ నీరు రోడ్డు మీదకు చేరింది. ముఖ్యంగా ట్రంకు రోడ్డు, సండే మార్కెట్ ప్రాంతం, జలమయమయ్యాయి. అండర్ బ్రిడ్జిల్లోకి వర్షపు నీరు వచ్చి చేరుతోంది. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో కరువు ప్రాంతాలు లేవు

(మొదటి పేజీ తరువాయి)

తనకు వచ్చే ఓట్లను మాత్రమే ఆయన చెప్పాదని ఈ విధంగా కూడా సోమిరెడ్డి సంతోష పడుతున్నాడని ఆయన తెలిపారు. సైదాపురంలో మైనింగ్ అవినీతి జరుగుతోందని అందులో కాకాని గోవర్ధన్ రెడ్డికి, ఆదాల ప్రభాకర్ రెడ్డికి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి వాటాలు ఉన్నాయని చెప్పి చలో సైదాపురం కు పిలుపునిచ్చిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి 24 గంటల తర్వాత ఆ ప్రస్తావని లేకుండా ఉన్నాడని ఆయన తెలిపారు. తమ పార్టీకి చెందిన 14 మందికి వాటాలు తీసుకుని చలో సైదాపురం కార్యక్రమాన్ని నిర్మించుకున్నారన్నారు. చలో సైదాపురం కార్యక్రమం ఏమైందన్న విషయాన్ని సోమిరెడ్డి ప్రజలకు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ల విష్ణువర్ధన్ రెడ్డి, మండల సచివాలయ గృహసారథులకు కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, ఎంపీపీ గంగవరం సుగుణ, జడ్పీటిసి బందెల వెంకటసుబ్బయ్య, సర్పంచ్ ఆలపాక సీనయ్య, దువ్వూరు హరిక రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయకుమార్ రెడ్డి, నాయకులు మారు సుధాకర్ రెడ్డి, చేం గారెడ్డి, ప్రభాకర్ నాయుడు, ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,రవీందర్ రెడ్డి, కోదండరామిరెడ్డి, వెంకటాచలపతి, మూగ బాలస్వామి, లెనిన్, అనంతరాజు వేణుగోపాల్ రాజు, వంటపాలెం ఉపసర్పంచ్ బ్రహ్మానందం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

తుఫానుతో విద్యుత్ వినియోగదారులు అప్రమత్తం : తాడికొండ మధుబాబు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : తుఫాను నేపథ్యంలో మండల పరిధిలోని విద్యుత్తు వినియోగదారులకు మండల విద్యుత్ శాఖ అధికారి తాడికొండ మధుబాబు పలు జాగ్రత్తలతో కూడిన సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ వలన వర్షాలు, గాలులు, వల్ల రైతులకు సంబంధించిన కొందరివి కరెంట్ మోటార్లు మునిగి వుంటాయి. స్టార్టర్, డబ్బాలు తడిసి వుంటాయి.సర్వీసెస్ వైర్స్ డామేజస్, అవుతాయి. స్థంబాలు పడిపోయే ప్రమాదం ఉందన్నారు. వైర్స్ తెగిపోవచ్చు,కావున వాటిని ముట్టుకొనే ప్రయత్నం కాని, దగ్గరకు వెళ్లే ప్రయత్నం కాని చేయకండి. అక్వా రైతులు, ఏరియేటర్స్ ను ముట్టుకోనరాదు.విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అని పేర్కొన్నారు. అలాగే మీ ఇంటికి సంబంధించిన సర్వీస్ వైర్లని కాని, వాటితో వెలాడే ఇనుప తీగలను కానీ, కరెంట్ స్థంభాలను కానీ,ఇనుప స్థంభాలను కానీ, లైన్స్ మీద చెట్టు కొమ్మలు పడిన కానీ, ముట్టుకొనే ప్రయత్నం చేయవద్దని సూచించారు ఇంట్లో నుండి బయటకు వచ్చేటప్పుడు జాగ్రత్త, వాహనాలలో వెళ్ళేటప్పుడు జాగ్రత్త ఉండాలని పేర్కొన్నారు, అలాగే తడిచేతులతో ఇంట్లోని స్విచ్ బోర్డులను ముట్టుకోకండి. విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దయచేసి విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు ఏదైనా విద్యుత్ సమస్య వుంటే,తీగలు తెగి ఉన్న, పోల్స్ పడిపోయిన వెంటనే ,మీ లోకల్, లైనయిన్స్పెక్టర్ కు కానీ లైన్ మాన్ కు కానీ, సబ్ స్టేషన్స్ కు కానీ, ఏ‌ఈ దృష్టికి కానీ, 1912 కు కానీ తెలియజేయండి. దయచేసి ముట్టుకోవద్దని విద్యుత్ వినియోగదారులకు మధుబాబు సూచించారు.

పంచాయతీలలో ప్రత్యేకపారిశుద్ధ్య కార్యక్రమాలు-ఈఓ పిఆర్డి

విశాలాంధ్ర - రాపూరు : జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు తుఫా న్ కారణంగా అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు సోకకుండా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహిం చడంజరు గుతుందని రాపూరు మండల పంచాయతీ విస్తరణ అధికారి ఎల్ ఏడుకొండలు ప్రకటన ద్వా ర తెలియజేసారు.అయన మి డియాకు తెలియజేస్తూజిల్లా కలెక్టర్ మరియు జిల్లా పంచా యతీ అధికారి వారి ఆదేశము ల ప్రకారము జిల్లాలో కురుస్తు న్న భారీ వర్షాలు తుఫానుల కారణంగా అంటువ్యాధులు మ రియు సీజనల్ వ్యాధులువ్యాప్తి చెందకుండా రాపూరు మండ లంలోని అన్ని గ్రామ పంచాయ తీలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్య క్రమాలను నిర్వహించడం జరు గుతుంది. డిసెంబర్ 1 నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక పారి శుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుంది. ఆ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో త్రాగు నీటి వనరులు కలుషితం కా కుండా చూడడం, స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా అయ్యేలా చూడడం, దోమల నివారణకు చర్యలు చేపట్టడం, అంటు వ్యా ధులు ప్రబలకుండా చూడడం వంటి కార్యక్రమాలను చేపట్ట డం జరుగుతుంది ఈ కార్యక్ర మాల నిర్వహణకు మండల స్థాయిలో పర్యవేక్షణ చేయ డానికి ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సెల్ ద్వా రా అన్ని పంచాయతీలలో పం చాయతీ కార్యదర్శులు,సర్పం చ్, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచి వాలయ సిబ్బంది,ఇతర అధికా రులను సమన్వయం చేసుకుం టూ ఆయా గ్రామ పంచాయ తీలలో పారిశుద్ధ్య కార్యక్రమా లు నిర్వహించడం జరుగుతుం ది. గ్రామంలో ఉన్న శానిటేషన్ సమస్యను ప్రజలు ఎవరైనా మండల స్థాయిలో ఏర్పాటు చేసిన సెల్ కు (ఫోన్ నెంబరు 9032563319) తెలియజేసి నట్లయితే సంబంధిత సమస్య ను రికార్డు చేసుకుని, తదుపరి చర్యలను చేపట్టడం జరుగు తుందని ఏడుకొండలు తెలియ జేసారు.

మా గ్రామానికి రోడ్డు నిర్మించరూ...

విశాలాంధ్ర-ఆత్మకూరు : మా గ్రామ రహదారికి నిధులు మంజూరు అయినా ఇప్పటి వరకు ఏ ఒక్కరూ రోడ్డు నిర్మాణానికి చొరవ చూపలేదని, మా గ్రామానికి రోడ్డు నిర్మించరూ అంటూ విద్యార్థులు, గ్రామస్తులు ఆందోళన చేపట్టిన సంఘటన మండలంలోని మహిమలూరు మజరా కోటపాడు వద్ద శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం కోసం రూ.72 లక్షలు నిధులు జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని, రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టర్లు ముందుకు రావట్లేదిన అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులైనా ఈ విషయమై చొరవ తీసుకుని తమ గ్రామానికి రోడ్డు వసతి కల్పించాలంటూ వారు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

తుఫాను ప్రభావం రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: అధిక వర్షాలకు పంట నష్ట పోకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కందుకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు పి.అనసూయ ఈ విధంగా సూచించారు. ఈ డిసెంబర్ నెల 3, 4, 5 తేదీలలో తుఫాను మూలంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సెనగ, పొగాకు, మిరప మరియు మినుము పైర్లు సాగు చేసే రైతులు, వానల మూలంగా పొలాల్లో నీరు నిలబడి ఆయా పంటలు దెబ్బతినే ఆస్కారం ఉన్నందున, గట్లు తెగ్గొట్టి,నీరు బయటకు వెళ్లి పోయేటట్లుగా చూసుకోవాలని సూచించారు. సెనగ పంట వేసుకో దలచినవారు ఈ వర్షాలు తగ్గిన తరువాత వేసికోవలసినదిగా కోరారు. వరి నాట్లు వేసుకోదల్చిన వారు వాతావరణం అనుకూలించే వరకు నాట్లు వాయిదా వేసుకో వల్సిందిగా కోరారు.

రేషన్ పంపిణీ చేసిన ఐఎఫ్‌సి ఫౌండేషన్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 4 సంవత్సరాల నుండి నిరుపేదలకు, వితంతవు లకు, వికలాంగులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తూ వస్తున్న ప్రతి నెల 1వ తారీకు ఇంటికి సరిపడ నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో జె.సి.ఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, సంస్థ అధ్యక్షుడు సాజిద్, సెక్రెటరీ షఫిర్, ట్రెజరర్ హాఫీజ్, టౌన్ ఇంచార్జ్ అయూబ్ ఖాన్, షమ్షుద్దిన్ పాల్గొన్నారు.

సచివాలయాలు తనిఖీ చేసిన కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 6/1, 6/2, 7/3 పప్పుల వీధి, 9/1 కుసుమ హరిజన వాడ వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని ఇన్వెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, నగర పాలక సంస్థ కార్యదర్శులు పాల్గొన్నారు.

తీర ప్రాంత ప్రజలకు సలహాలు సూచనలు చేసిన :ఎస్ఐ

విశాలాంధ్ర:- మనుబోలు : మనుబోలు మండలం కొలనుకుదురు గ్రామ ప్రజలకు మనుబోలు ఎస్సై అజయ్ కుమార్ శనివారం తమ సూచనలు సలహాలు చేశారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు కొలనుకుదురు గ్రామంలోని ఉప్పుటేరు వాగును సందర్శించి, గ్రామస్తులతో సంభాషించి, రాబోయే తుఫాను పై గ్రామ ప్రజలు ప్రపంచంగా ఉండాలని సూచించారు. ఎవరు చేపల వేటకు వెళ్ళద్దని సూచించారు. అత్యవసర పరిస్థితి వస్తే తమకు కాల్ చేయాలని సూచించారు. ఎస్సైతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిచౌంగ్ తుఫానుతో అప్రమత్తంగా ఉండాలి: తాసిల్దార్ శివకృష్ణయ్య

విశాలాంధ్ర-మనుబోలు: రానున్న రెండు రోజుల్లో మిచౌంగ్ తుఫాన్ బీభత్సం సృష్టించిందని మనుబోలు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మనుబోలు మండల తాహసిల్దార్ శివకృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం అయినా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ తాకిడికి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు .జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు. చేశామన్నారు. రెవెన్యూ,నీటిపారుదల,విద్యుత్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.మత్స్యకారులు చేపల వేట కొరకు ఉప్పు కాలువలు,ఏర్లు, వాగులలో కి వెళ్ళరాదని కోరారుఅత్యవసర పరిస్థితులు ఉంటే తహశీల్దార్ నెంబర్ : 9989502066కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. మండల మండల అధికార యంత్రాంగం తుఫాన్ తాకిడిని ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి -తహశిల్దార్

విశాలాంధ్ర - ఉలవపాడు : రానున్న రెండు రోజుల్లో తుఫాన్ బీభత్సం సృష్టించినిందని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తాహసిల్దార్ బ్రహ్మయ్య పేర్కొన్నారు. అయన మండల స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు తుఫాన్ తాకిడికి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు. చేశామన్నారు. రెవెన్యూ,నీటిపారుదల, విద్యుత్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మత్స్యకారులు చేపల వేట కొరకు ఉప్పు కాలువలు, వెళ్ళరాదని కోరారుఅత్యవసర పరిస్థితులు ఉంటే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మండల మండల అధికార యంత్రాంగం తుఫాన్ తాకిడిని ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

వికసిత్ భారత్ సంకల్పం పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల పరిషత్ కార్యాలయం నందు వికసిత్ భారత్ సంకల్పం యాత్ర అంశంపై అవగాహన సదస్సును శనివారం మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం పై పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎంపిడిఓ, తహసీల్దార్, శివ కృష్ణయ్య హౌసింగ్ ఏఈ, రవికుమార్ మండల విద్యాశాఖ అధికారి, శేషాద్రి వాసు మండల వ్యవసాయ శాఖాధికారి, జహీర్ భాష మండల వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుబ్బరాజు, స్థానిక గ్యాస్ ఏజెన్సీ, ఏపీఎం ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లించండి :ఆర్టీఓకు వినతి

విశాలాంధ్ర-ఆత్మకూరు: గత నాలుగేళ్ల క్రితం అనంతసాగరం మండల మీదుగా నిర్మించిన జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రైతుల నుంచి సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లించలేదని, పరిశీలించి వెంటనే పరిహారం ఇప్పించాలని పలువురు రైతులు, జిల్లా రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు ఆర్టీఓ కె మధులతకు శనివారం వినతి పత్రం సమర్పించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని అప్పట్లో పేర్కొన్న అధికారులు ఆ మేరకు చెల్లించలేదని, భూములు కోల్పో వడంతో జీవనాధారం పోయి రైతులు వ్యవసాయ కూలి పనులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆర్టీఓ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆమె పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. పలువురు సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచ గమనాన్ని మార్చి వేసిన కంప్యూటర్ విద్య - సి.హెచ్ భరద్వాజ్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :శ్రీ గాయత్రీ డిగ్రీ కాలేజి ఆవరణలో కంప్యూటర్ సైన్సు విభాగం వారు ప్రపంచ కంప్యూటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గాయత్రీ విద్యాసంస్థల డైరెక్టర్ సి.హెచ్.భరద్వాజ మాట్లాడుతూ కంప్యూటర్ విద్యలో అనేక నూతన ఆవిష్కరణలు జరుగుతున్నాయన్నారు. కంప్యూటర్ విద్య ప్రపంచ గమనాన్ని మార్చివేసి మానవ మెదస్సుకు ప్రత్యామ్నాయ పరిజ్ఞానం రూపుదిద్దుకున్న గొప్ప చారిత్రక సత్యమని తెలిపారు. భవిష్యత్ లో విద్యార్థులు నూతన ఆవిష్కరణ వైపు పయనించి సమాజ శ్రేయస్సుకు అంకితం కావాలని ఆకాంక్షించారు. మానవుని అవసరం సమాజానికి నూతన బాటలు వేయటానికి పునాది అని, అందుకే చార్లెస్ బాబేజ్ ఆనాడు తన సమస్యను ఆదికమించేందుకు కంప్యూటర్ అనే నూతన శకానికి నాంది పలికి సమాజంలో గొప్ప మార్పుకు సృష్టికర్తగా నిలిచిపోయారని గుర్తుచేశారు. అనంతరం కంప్యూటర్ క్విజ్ పోటీలలో అర్హత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తొలుత కంప్యూటర్ పితామహులు చార్లెస్ బాబేజ్ చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ డిగ్రీ కాలేజి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సలార్ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసిన విపిఆర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సినీ ప్రపంచం ఎంతగానో ఎదురు చూస్తున్న ప్రభాస్ నటిస్తున్న భారీ బడ్జెట్ మువీ సలార్ ట్రైలర్‌ను జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రిలీజ్ చేశారు. నెల్లూరు జిల్లా డిస్ట్రిబ్యూటర్స్ శ్రీవెంబమాంబ సినిమాస్ డిస్ట్రిబ్యూటర్స్ ఆధ్వర్యంలో ఎం. నరేంద్ర, పి. మల్లికార్జున సమక్షంలో నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ మెయిన్ రోడ్డులోని ఎన్ కేఫ్‌లో సలార్ మువీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. సలార్ మువీ ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సలార్ మువీ ట్రైలర్‌ను వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆసక్తిగా తిలకించారు. సినిమాలో సన్నివేశాలు చాలా బాగున్నాయన్నారు. ట్రైలర్ చూస్తుంటే డైరెక్టర్ ప్రశాంత్ నీల్ సినిమాను అద్భుతంగా తీసినట్లు చెప్పారు. వెంగమాంబ సినిమాస్ డిస్ట్రిబ్యూటర్స్ మరిన్ని భారీ చిత్రాలు డిస్ట్రిబ్యూట్ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ప్రభాస్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

మాలకొండ అన్నదాన కార్యక్రమానికి దాతల సహకారం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి మాలకొండలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి లింగసముద్రం మండలం రామకృష్ణాపురం గ్రామస్తులతో పాటు ఇతర గ్రామాల నుండి సేకరించిన 105 బస్తాల బియ్యం బ్యాగులనును శనివారం మాలకొండ ఈవో శ్రీనివాసరావుకు అందజేశారు. గత సంవత్సరం కూడా ఈ గ్రామం నుండి 55 బస్తాలు బియ్యం అన్నదానానికి అందజేశారు. ఈ సందర్భంగా ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ మాలకొండ అన్నదాన కార్యక్రమానికి గత సంవత్సరం నుండి బియ్యం సేకరించి తీసుకురావడం అభినందనీయమన్నారు. వారికి మాలకొండ నరసింహస్వామి ఆశీస్సులు ఉంటాయన్నారు. అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకారం మరువలేనిదని అన్నారు

ఇలా అయితే రోడ్లు ఎలా బాగుంటాయి...

విశాలాంధ్ర-జలదంకి: ఇది జలదంకి మండలంలోని కమ్మవారిపాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు. బ్రాహ్మణక్రాక సేమదల నుంచి కమ్మవారిపాలెం వెళ్లే లింక్ రోడ్డు. వ్యవసాయ సీజన్లో కొందరు రైతన్నలు తమ పొలాలు బురద దుక్కి చేసుకోవడానికి ఫుల్ వీల్స్ తగిలించుకొని ఇలా వెళ్తున్నారు. ఇలా రోడ్డుమీద ఫుల్ వీల్స్ వెళితే ఆ రోడ్లు ఎన్ని రోజులు ఉంటాయని ఇది చూసిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా రోడ్లు వేయగలరా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఒక్క కిలోమీటర్ తారు రోడ్డు నిర్మించాలంటే లక్షల రూపాయలలో ఖర్చవుతుంది. కొద్ది గంటల్లోనే ట్రాక్టర్లు ఇలా వెళితే ఎక్కడికక్కడ రోడ్డు దెబ్బతింటుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు హెచ్చరికలు జారీ చేసి రోడ్డును కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎంఎల్‌సీతో కలసి తిరుమల వేంకటేశ్వరుని దర్శించుకున్న రాపూరు నేతలు

విశాలాంధ్ర-రాపూరు: తిరుమల తిరుపతిలో వేంకటేశ్వర స్వామిని రాపూరు స్థానికులు ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, రా ష్ట్ర శాసనమండలి ప్రభుత్వ విప్ మేరిగ మురళీధర్ శనివారం తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వా మి ఆలయంలో స్వామిని దర్శించు కున్నారు. వీరితో పాటు రాపూరు మండల వైఎస్ఆర్సీపి సీనియర్ నాయకులు శ్రీకిరెడ్డి రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్,శ్రీరాధ సమేత గోపాలకృష్ణ దేవాలయం దర్మకర్తలు కార్యని ర్వహకులు శ్రీకిరె డ్డి శశిధర్ రెడ్డి, సూర్యనారయ ణరెడ్డి,దుగ్గిరెడ్డి నరసింహారెడ్డి, డాక్టర్ కందుకూరు మస్తాన్ బాబు,రామరాజు (రాము) బండివెంకటరమణారెడ్డి, అత్మీయులు తిరుమలలో వేంకటేశ్వర స్వా మిని దర్శించుకోన్నారు.

తుఫాను వలన పంట నష్టం జరగకుండా రైతులు జాగ్రత్త పడాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఈనెల మూడు, నాలుగు తేదీలలో తుఫాను హెచ్చరిక వలన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని దానికి సెనగ, పొగాకు, మిరప, మినుము పైర్లు సాగు చేసే రైతులు పలు జాగ్రత్తలు పాటించాలని కందుకూరు వ్యవసాయ సహాయక సంచాలకులు పి అనసూయ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక వర్షాల వలన పంటలు దెబ్బతినే అవకాశం ఉందని, రైతులు తమ పొలాల్లో ఉండే గట్లు తెగ్గొట్టి నీరు బయటకు పోయే విధంగా చూసుకోవాలని సూచించారు. శనగ పంట వేసుకోదలచిన రైతులు వర్షాలు తగ్గిన తర్వాత పంట వేసుకోవటం మంచిదని ఆమె తెలిపారు. వరి నాట్లు కూడా వాతావరణం అనుకూరించే వరకు నాట్లు వాయిదా వేసుకోవాలని ఆమే కోరారు. రైతులు ఎవరు వర్షాలకు పంట నష్టపోకుండా ఉండేందుకు అధికారులు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని ప్రతి రైతు వాటిని తప్పకుండా పాటించాలని ఆమె అన్నారు.

తుఫాను ప్రభావంపై అప్రమత్తంగా వుండాలి: మేయర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తుపాను ప్రభావం తీవ్రంగా వున్నందున అధికారయంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని మేయర్ స్రవంతి జయవర్ధన్ సూచించారు. మిచౌన్గ్ తుఫాన్ ముందస్తు సహాయ చర్యలపై అధికారులతో నగర మేయర్ ఛాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మిచౌన్గ్ తుఫాన్ ప్రభావం నేపథ్యంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. తుఫాన్ ప్రభావం నగర పాలక సంస్థ పరిధిలో ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో గతంలో తుఫాన్ లు సంభవించినపుడు ఏ ప్రాంతాలు ప్రభావితం అయ్యాయో, ఎడతెరిపి లేకుండా వర్షం పడినపుడు ఏ ప్రాంతాలు ముంపుకు గురికావడం జరిగిందో అన్న విషయాలు పరిశీలించి, ఇప్పటికే ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది అన్నారు. ఏదైనా ప్రాంతాలు ముంపుకు గురి అయ్యే పరిస్థితి ఉంటే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుని నగర పాలక సంస్థ అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే రాబోవు సోమవారం రోజు పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందని, ప్రజలు కూడా తగు

జాగ్రత్తలు పాటించి ఎక్కడ ఇప్పంది కలిగే పరిస్థితులు కంట్రోల్ రూమ్ నంబర్ 18004251113 ,0861 2305141 ను గానీ, నేరుగా గానీ సంప్రదించాలని మేయర్ సూచించారు. నగర పాలక సంస్థ అధికారులు24/7అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ , అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ భవనానికి మరమ్మతులు చేపట్టండి- కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక మహబూబ్ ఖాన్ పార్క్ ప్రాంగణంలోని ప్రెస్ క్లబ్ నిర్వహణకు అవసరమైన మరమ్మతు పనులను చేపట్టి భవనంలో కార్యకలాపాలు యధావిధిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. స్పందన వేదికలో ప్రెస్ క్లబ్ నిర్వాహకులు అందించిన విజ్ఞాపనకు స్పందించిన కమిషనర్ అధికారులతో కలిసి శనివారం క్లబ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. నగర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు క్లబ్ భవనంలో దెబ్బతిన్న గదులు, పైకప్పుకు వీలున్నంత త్వరగా మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు.అనంతరం స్థానిక 20వ డివిజన్ కొండాయపాలెం సమీపంలోని చంద్రికా నగర్ ప్రాంతంలో డ్రైను కాలువలు,రోడ్లనిర్మాణాలు,ఆక్రమణలపై అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, ఇంజనీరింగ్ అధికారులు చంద్రయ్య, ప్రసాద్, చాణక్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

విద్యా సంస్థలకు సోమవారం సెలవు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో ఐఎండీ అండ అలేర్ట్ ప్రకటించి నందున 4వ తేదీ సోమవారం జిల్లాలోని అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ఎం. హరి నారాయణన్ ఒక ప్రకటనలుతెలిపారు. ఈ మేరకు జిల్లా మండల విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అలాగేజిల్లాలో సోమవారం జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్నికూడాతుఫానుకారణంగా రద్దు చేయడం జరిగిందిజిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున జగనన్నకు చెబుదాం రద్దు చేయడం జరిగిందని,అర్జీదారులుజిల్లా మండల కేంద్రాలకు రావద్దని కలెక్టర్ ఒకప్రకటనలో తెలిపారు.

నూతన గృహప్రవేశ కార్యక్రమంలో క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి: తెలుగుదేశం నాయకుడు కావ్య క్రిష్ణారెడ్డి శనివారం పట్టణంలోని వెంగళరావు నగర్ లో జరిగిన వడ్డే శ్రీనివాసులు నాయుడు - అనురాధ దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి నూతన గృహస్తులను ఆశీర్వదించారు

తుఫాను ప్రభావిత ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-వరికుంటపాడు: భారత వాతావరణ శాఖ మూడు, నాలుగు, ఐదు తేదీలలో తుఫాను హెచ్చరిక చేసింది. ఈ సందర్భంగా మండల ఉద్యానవన శాఖ అధికారి ఓ జయశ్రీ తన కార్యా లయంలో మాట్లాడుతూ తుఫాను హెచ్చరిక నేపథ్యంలో కూరగాయలు, మిరప పంట వేసిన పొలాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా పొలాల గట్లుకి గండ్లు వేయాలని రైతులకు సూచించారు. వాలు ప్రాంతానికి నీరు వెళ్లిపోయే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కోతకు వచ్చినటువంటి కూరగాయలను ముందుగా సేకరించుకోవాలన్నారు. వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు చుట్టూ మట్టిని ఎగదొయాలని అన్నారు. వర్షాలు ఆగిన వెంటనే 19 19 19 లేదా యూరియా లాంటి పోషకాలను పంటలపై పిచికారి చేయాలని, నేల కొంచెం ఆరిన తర్వాత రసాయనిక మందులైన మాంకోజెబ్‌ను డ్రేంచింగ్ పద్ధతిలో పొలాలకు వేయడం వలన తెగులును నివారించుకునే వీలుందన్నారు. మండలంలోని రైతులు ఎప్పటికప్పుడు పంట పరిస్థితులను తనకు తెలియపరచి సలహాలు తీసుకోవాలని ఆమె సూచించారు.

కొన సాగుతున్న అన్నదాన వితరణ

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు లోని మహావిష్ణువు అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉభయదాతల దాతృ త్వంతో మధ్యాహ్నం అన్నదానం, రా త్రి బిక్షదానం నిర్వహిస్తున్నారు. 19వరోజు శనివారం అన్నదానం ఉభయ దాతలుగా ఎలుగోటి సుజాతమ్మ కుటుంబ సభ్యులు మరియు తుమాయి సర్పంచ్ మోహన్ కుటుంబ సభ్యులు నిర్వహించారు. రాత్రి బిక్షదానం, ఆలయంలో పడిపూజ 18వ సంవత్సరం శబరియాత్ర చేస్తున్న గుండవోలు పుల్లయ్య పూజలు నిర్వహించారు.

ఓవెల్ మినర్వా విద్యార్థులకు డిఈవో అభినందన

విశాలాంధ్ర - కావలి : జాతీయ స్థాయి సైన్స్ పోటీలకు ఎంపికైన కావలి పట్టణానికి చెందిన ఓవెల్ మినర్వా 8వ తరగతి విద్యార్థులు జంగా అక్షయ్, సాయి లుద్వేగ్ లను జిల్లా డిఈవో గంగా భవాని శని వారం అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్సు ప్రాజెక్ట్ "సీవేజ్ వాటర్ ప్యూరిఫికేషన్ అండ్ డిస్ ఇన్ఫెక్షన్ బై యూసింగ్ సోలార్ ఎనర్జీ" జాతీయ స్థాయి సైన్సు పోటీలకు ఎంపిక కావడంతో ఆమె అభినందనలు తెలిపి, జాతీయ స్థాయిలో కూడా సత్తా చాటాలని కోరారు. జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాసులు, జిల్లా సైన్స్ కో-ఆర్డినేటర్ వెంకట రమేష్ కూడా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. స్కూల్ సిఎండి ఆర్.వేణు, సిఈవో ప్రమీల వేణు, ఈడి బాలు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్, గైడ్ టీచర్ ఐ.శివయ్య, స్కూల్ ఇంచార్జి కే.సుకుమార్, జిఎం మహాదేవ్, డిజిఎం వాహబ్, ఏజిఎం జైదేవ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులు ఫిర్యాదు చేస్తే న్యాయం చేయిస్తాను

విశాలాంధ్ర - కావలి: రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై న్యాయం కావాలని కోరుకునే బాధితులు ఫిర్యాదు చేస్తే ఉన్నతాధికారులకు తెలియజేసి న్యాయం జరిగేలా చూస్తామని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఏపీ పోలీస్ అండ్ గ్రీవెన్స్ విజిలెన్స్ డైరెక్టర్ నారాయణ తెలిపారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఏపీ పోలీస్ అండ్ గ్రీవెన్స్ విజిలెన్స్ డైరెక్టర్‌గా కావలికి చెందిన సన్నిబోయిన నారాయణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంస్థ దేశంలో అనేకమంది బాధితులకు అండగా ఉన్నదని, రాబోయే రోజుల్లో నేను కూడా బాధ్యతగా శక్తికి మేర పనిచేస్తానని తెలిపారు. నన్ను డైరక్టర్ గా నియమించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ, తెలంగాణ హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుర్రా సూర్యనారాయణ యాదవ్, నెల్లూరు జిల్లా హ్యూమన్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్ బొద్దికూరి పిచ్చయ్య ,ఉప్పాల మురళి తదితరులు పాల్గొన్నారు.

జనంకోసం పనిచేస్తాం: పోలంరెడ్డి దినేష్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కోవూరు శాసన సభ్యులు ప్రసన్నకుమార్ రెడ్డి కేవలం 170 మందికి అసైన్డ్ భూములు పట్టాలు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారు. గత ప్రభుత్వంలో సుమారు 6000 యకరాల అసైన్డ్ భూమికి పట్టాలు అందించామని రైతులకోసం పనిచేసిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి వాళ్లు వేల రూపాయలు ఇచ్చి ఓట్లు అడుగుతారు అని ప్రసన్న కుమార్ రెడ్డి చెప్పడం ఆయన ఓటమి భయాన్ని తెలియచేస్తోందన్నారు. మేము జనంతో గెలుస్తాం కానీ ధనంతో కాదని తెలిపారు. నియోజకవర్గ సహజ సిద్ధమైన సంపదను వందల కోట్లు దోచుకున్న నల్ల త్రాచు ప్రసన్న రెడ్డి అని ఆయన దోచుకున్న ధనాన్ని ఓట్లు కొనడానికి ప్రయోగిస్తారని విమర్శించారు. అయితే కోవూరు నియోజకవర్గ ప్రజలు అంత అమ్ముడుపోరని, కచ్చితంగా తెలుగుదేశంపార్టీకిఓట్లు వేసిగెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

జనవరి నాటికి టిడ్కో గృహాలను అందజేయండి :వికాస్ మర్మత్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్లీపురంలో కేటాయించబడిన ఎ.పి.టిడ్కో (జిం3) గృహాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. స్థానిక అల్లీపురంలోని గృహాలకు సంభందించి పురోగతిని హౌసింగ్ విభాగం అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జనవరిలో అల్లీపురం టిడ్కో గృహాలను ప్రారంభించడానికి సంసిద్ధం చేయాలని ఆదేశించారు. టిడ్కో గృహ సముదాయాలకు అవసరమైన రోడ్లు, మంచినీరు, విద్యుత్, డ్రైను కాలువలు, వీధి దీపాలు, పచ్చదనం, రవాణా సౌకర్యాలు, ఇండ్లకు విద్యుత్ కనెక్షన్లు, ఇంటిలోపల వైరింగ్‌లు, ట్రాన్స్ఫార్మర్స్, మురుగు నీటి శుద్ధి కేంద్రానికి డ్రైను నీటి పైపులైన్ అనుసంధానం తదితర మౌలిక సదుపాయాలను త్వరితగతిన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, టిడ్కో అధికారులు, నగరపాలక సంస్థ హౌసింగ్,ఇంజనీరింగ్ విభాగము అధికారులు పాల్గొన్నారు.

ఆదివారం కూడా ఓటర్ల నమోదు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం కూడా ఓటర్ల ప్రత్యేక నమోదు కార్య క్రమం జరుగుతుందని, ఓటు హక్కు లేనివారు తమ ఓటు నమోదు చేసు కోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక డీకేడబ్ల్యూ కళాశాలలోని 120,121, 123,124,125,127 పోలింగ్ బూత్ లలో ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల2,3 తేదీలలో ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని 2300 పైచిలుకు పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓ లు ఓటర్ల నమోదు కార్యక్రమం చేస్తున్నారని, ఓటు హక్కు లేనివారు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఫారం 6 పూర్తి చేసి ఓటరుగా నమోదు కావాలన్నారు. ఓటర్ల జాబితాలో మీ పేరు ఉందో లేదో పరిశీలించుకోవచ్చని ఓటు లేకపోతే నమోదు చేసుకోవచ్చన్నారు. 18-21 సంవత్సరాలలోపు యువత ఓటర్లుగా నమోదుకావాలని, ఓటుహక్కురాజ్యాంగం కల్పించిన హక్కుని, ఓటరుగా నమోదు కావటం మన బాధ్యతని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఓ శ్రీనివాసరావు తాసిల్దార్ సోమ నాయక్, ప్రిన్సిపల్ హరి పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

విశాలాంధ్ర -మనుబోలు : మండల కేంద్రమైన మనుబోలు హై స్కూల్ పోలింగ్ స్టేషను ఎన్నికల పరిశీలకులు ఓబులేసు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వీఆర్వోలు బిఎల్ఓ లకు పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో మహిళల ఓట్లు అధికంగా ఉన్నాయని దీనిపై జిల్లా కలెక్టర్ అసంతృప్తిగా ఉన్నారని తెలిపారు. బిఎల్వోలు క్షేత్రస్థాయిలో సరిగా విధులు నిర్వహించకపోవడం వల్లే ఈ సమస్య వచ్చిందని స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఈనెల 9 లోపు పూర్తిస్థాయిలో ఓటర్లు మార్పులు చేర్పులు చేసే విధంగా బిఎల్వోలు కృషి చేయాలని అన్నారు .కొత్త ఓటర్లను 9వ తేదీలోగా చేర్చుకునేందుకు అవకాశం ఉందని అన్నారు. బి ఎల్ ఓ ల పై అసహనం వ్యక్తం చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు నాగార్జున రెడ్డి, సుబ్రహ్మణ్యం, అఖిల్, శ్రీనివాసులు, భగవాన్, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

కిరణ్‌కి రాజకీయ భవిష్యత్తు ఎప్పుడూ ఉంటుంది

– ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - కావలి : పట్టణ వైయస్ఆర్ సీపీ 12వ వార్డు ఇంచార్జ్ చేవూరు కిరణ్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం కావలి పట్టణంలో పలు ప్రాంతాల్లోప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ యువ నాయకుడు చేవూరు కిరణ్ కుమార్ నాయకత్వంలో కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరికీ సేవ చేస్తూ అభివృద్ధికి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ చేవూరు కిరణ్ కుమార్ సౌమ్యుడు, ప్రజల మనిషి అని, ఆయన నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మచ్చలేని యువ నాయకుడుగా ప్రజల మన్ననలు పొందుతున్నారని, తనదైన గుర్తింపుతో ప్రజలకు కిరణ్ కుమార్ మరింత చేరువయ్యారని ఆయన చెప్పారు. వైసిపి నాయకులు పాశం వెంకట శేషగిరి రావు,పేరం వేంకటేశ్వర్లు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించే విధంగా వున్న కిరణ్ కుమార్ ను

ఎల్లప్పుడూ ప్రజలు గుర్తు పెట్టుకుంటారని వారికి రాజకీయ భవిష్యత్తు ఎప్పుడూ ఉంటుందని వారు అన్నారు. అనంతరం కిరణ్ కుమార్ సుమారు వెయ్యి మందికి పైగా భోజనాలు ఏర్పాటు చేశారు. పట్టణంలో వైసీపీ నేతలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రఘురాం, ప్రమోద్ కుమార్, రాజ్ కుమార్, స్టీఫెన్, విక్లిఫ్, తరుణ్, చైతన్య, కార్తిక్, చందు, వేణు, బుజ్జి బాబు, ప్రసాద్, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

విరువూరులో సోమిరెడ్డికి అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పొదలకూరు మండలం విరువూరు గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం - జనసేన ఉమ్మడిగా బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొనగా ఆయనకు స్థానిక నాయకులు ,జనసేన నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వీధుల్లో మహిళలు పిల్లలు చంద్రమోహన్ రెడ్డితో కరచాలనం చేస్తూ ర్యాలీగా ముందుకు సాగారు.వైసిపి ప్రభుత్వ అరాచకాలను వివరిస్తూ వీటన్నిటి నుంచి విముక్తి కలిగించేందుకు టీడీపీ ప్రభుత్వం చేపట్టనున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర,మండల పార్టీ అధ్యక్షులు తలచేరు మస్తాన్ బాబు,అజయ్ రెడ్డి,జనసేన మండల అధ్యక్షులు అనీల్, మండల టి.డి.పి - జనసేన నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థిక సహాయం చేసిన వీపీఆర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు నియోజకవర్గంఇందుకూరుపేట మండలంమైపాడు తూర్పుపాలెం గ్రామానికిచెందిన క్రీడాకారులు కటారి యాదగిరికిలక్షరూపాయలఆర్థిక సహాయం అందించారు.యాదగిరి డిసెంబర్ 4 నుంచి థాయిలాండ్‌లో జరుగుతున్న వరల్డ్ ఎబిలిటీ స్పోర్ట్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యారు. అయితే ఆ పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక స్తోమతలేదు. ఈ విషయాన్ని మైపాడు తూర్పుపాలెం గ్రామస్తులు శ్రీహరికోట ప్రసాద్ ద్వారా తెలుసుకున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయన నివాసంలో లక్ష రూపాయల చెక్కును అందించారు. కార్యక్రమం లో శ్రీహరికోట ప్రసాద్, ఊటుకూరు సుబ్బయ్య, మెట్టంటి బాబు, నరేంద్ర బాబు, మస్తాన్, ప్రసాద్, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ ఎఫ్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా నెహెమియా, రాజు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఏఐఎస్ఎఫ్ కందుకూరు నియోజకవర్గం మహాసభ కోటారెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈ మహాసభలలో కందుకూరు నియోజకవర్గం అధ్యక్షుడుగా నెహెమ్యాను కార్యదర్శిగా రాజును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి సాలెం రాజు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్నుకున్న టువంటి మహాసభకు ధన్యవాదాలు తెలియజేశారు. కందుకూరు నియోజకవర్గంలో పేద విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికై అలుపెరగని పోరా టాలు చేయడానికి సిద్ధంగా ఉంటామని ఆయన తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షులు నెహెమియా మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ వసతి భవనాలలో ఏర్పడినటువంటి సమస్యల పరిష్కారానికి ఉద్యమ పందాలు తయారు చేసుకుని నియోజకవర్గంలో ఉండే విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ మహాసభలో 29 మందిని సమితి సభ్యులుగా, ఆఫీస్ బేరర్స్‌గా 9 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బూత్ కన్వీనర్ అంటే పదవి కాదు బాధ్యత- టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఓటర్ వెరిఫికేషన్ పక డ్బందీగా నిర్వహించండి నెల్లూరు నగరంలోని నారాయణ మెడికల్ కాలేజ్ నందు మాజీ మంత్రి పొం గూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్య క్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ నేత అబ్దుల్ జలీల్ నెల్లూరు నగర నియో జకవర్గ పరిశీలకులు కరిముల్లా లు 42, 43 వ డివిజన్ల నేతలు,బూత్ కన్వీనర్లు,బీఎల్‌ఏలు, ఇన్చుఎన్సర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ బూత్ కన్వీనర్ అంట ేపదవికాదని,అదొక బాధ్యతని,ఓటర్వెరిఫికేషన పకడ్బందీగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. దొంగ ఓట్లను నిర్మూలించలేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. ఒకటికి పది సార్లు ఓటర్ లను వ్యక్తిగతంగా కలవడమే లక్ష్యంగా పనిచేయాలనితెలిపారు. ఓటర్తో వ్యక్తిగత సంబంధాలు ఉంటేనే అత్యధిక ఓట్లు సాధించగలమని అన్నారు.స్థానిక సమస్యలు, ప్రజల సమస్యలు తెలుసుకుని సమస్యలను బట్టిపరిష్కారాలువెతకాలని అన్నారు. ఓటర్లు వ్యక్తిగతంగా నష్టపోయిన సమస్యలగురించివారితోచర్చించాలని అన్నారు. మనం ఎన్నికలు పూర్తి అయ్యే వరకుఅదనపు అప్రమత్తతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంఛార్జి జాఫర్ షరీఫ్, పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి జాఫర్ మొహిద్దిన్,కాలేషా, బూత్ కన్వీనర్లు,బీఎల్‌ఏలుపాల్గొన్నారు.

తేళ్ల మిట్టగిరిజనకాలనీ సమస్యలను పరిష్కరించాలి:నందిపోగు రమణయ్య

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఎనిమిది సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోని తేళ్ల మిట్ట గిరిజన కాలనీ అభి.వృద్ధికి నోచుకోలేదని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నందిపోగురమణయ్య అన్నారు. శుక్రవారం కొడవలూరు మండలం, యల్లయపాలెం గ్రామంలోని పంచాయతీ ఆఫీస్ వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాకార్యదర్శి నందుపోగు రమణయ్య మాట్లాడుతూఎస్టి లకు పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చి హౌసింగ్ ఇల్లు కట్టించాలి, గిరిజన కాలనీలో ఉన్న మూడు గడ్డివాములను వెంటనే తొలగించాలి, అంగన్వాడి స్కూల్లో ఏర్పాటుచేయాలి,గిరిజన కాలనీలోని స్మశానం ప్రక్కన ప్రహరీ గోడను నిర్మించాలి, విద్యుత్ సబ్ స్టేషన్ నుండి రోడ్లు వేయాలి, గిరిజన కాలనీ నుండి హై స్కూల్ వరకు రోడ్లు వేయాలి. ఇలా అనేక సమస్యల పైన తేళ్లమిట్టగిరిజనకాలనీకొట్టిమిట్టాడుతుందని తెలియజేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి సీనయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దండూరి కామేశ్వరరావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గుది విజయకుమార్, సిపిఐ కార్యదర్శి చలంచర్ల చిన్నయ్య డప్పు కళాకారుడు చింతల చంద్ర, తదితరులు పాల్గొన్నారు.